# పోడు పట్టాల జారీకి చర్యలు చేపట్టాలి

- లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి
- ఉమ్మడి జిల్లా పోడు భూముల ప్రత్యేకాధికారి డా.యోగితా రాణా
- హక్కు పత్రాల జారీపై కలెక్టర్లు, రెవెన్యూ, అటవీ అధికారులతో సమీక్ష

3వ పేజీలో..



keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
గురువారం 09, ఫిబ్రవరి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# 'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్

(ఖమ్మం-కెరటం న్యూస్):

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం పోలీస్ కళ్యాణ మండపంలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు మిగతా 2లో..



## ప్రపంచంలోనే అతిపెద్ద

# కంటి స్క్రీనింగ్ శిబిరాలు

- జిల్లాలో కంటి వెలుగు విజయవంతంగా సాగుతోంది
- శ్రీరాంనగర్‌లో 'కంటి వెలుగు' శిబిరం ప్రారంభోత్సవంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మం-కెరటం న్యూస్):

ప్రపంచంలోనే అతిపెద్ద కంటి స్క్రీనింగ్ శిబిరాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నిర్వహిస్తున్నదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం మంత్రి 18వ డివిజన్ శ్రీరాంనగర్‌లోని చక్రి పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. మిగతా 2లో..






## ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకున్న

# ఎంపీ నామ..

- జేపీసీ వేయాలని ప్రధాని సమక్షంలోనే నామ డిమాండ్
- సభ నుంచి పార్టీ ఎంపీలతో నామ వాకౌట్
- ఊహించని పరిణామంతో సీటులోనే కూర్చుండిపోయిన మోదీ
- బీఆర్ఎస్ పట్టుతో అట్టుడికిన పార్లమెంట్
- గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన

(హైదరాబాద్/ఖమ్మం-కెరటం న్యూస్):

అదానీ అంశాన్ని తేల్చాల్చిందేనంటూ లోక్ సభలో ప్రధాని మోదీ ప్రసంగాన్ని బీఆర్ఎస్ నాయకులు నామ నాగేశ్వరరావు పార్టీ ఎంపీలతో కలసి అడ్డుకోవడంతో లోక్ సభ దద్దరిల్లింది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రధాని మోదీ సిద్ధపడగా, ఉన్నపలంగా ఎంపీ నామ అదానీ అంశాన్ని ప్రధాని సమక్షంలోనే గట్టిగా లేవనెత్తారు. కీలకమైన అదానీ హిండెన్ బర్గ్ అంశం పై సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించాలని, సభలో చర్చించాలని నామ బిగ్గరంగా అరుస్తూ ప్రధానిని డిమాండ్ చేసి, పట్టుబట్టారు. కాగా నామ మాట్లాడుతున్న సమయంలో ప్రధాని మోదీ సీటులోనే కూర్చుండిపోయారు. దీంతో స్పీకర్ నుంచి సరైన సమాధానం రాకపోవడంతో నామ పార్టీ ఎంపీలతో కలసి మిగతా 2లో..



## ప్రపంచంలోనే అతిపెద్ద

# కంటి స్క్రీనింగ్ శిబిరాలు

(మొదటిపేజీ తరువాయి..)

నగరంలో ఒకేసారి 7 కేంద్రాల్లో శిబిరాలను చేపట్టి, ఒక్కో కేంద్రంలో 14 రోజులపాటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బస్తీ దవాఖానాలు, ఇతర ప్రాంతాల్లో కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. శిబిరాలకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారని ఆయన తెలిపారు. 100 పనిదినాల్లో, దాదాపు 5 నెలల పాటు కార్యక్రమం నిర్వహించనున్నట్లు



ఆయన అన్నారు. లక్షలాది మందికి కంటి సంబంధ వ్యాధులకు చికిత్స, అవసరమైన వారికి కళ్ళద్దాలు ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇతర రాష్ట్రాలు మన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని, వారి రాష్ట్రాల్లో అమలుకు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, స్థానిక కార్పొరేటర్ మందడపు లక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# ప్రసవాల శాతం పెంచాలి

### జిల్లా వైద్యాధికారి డా.శిరీష

(దుమ్ముగూడెం-కెరటం న్యూస్):

పాఠశాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల శాతం పెంచాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని ఆదేశించారు బుధవారం పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికతనికి చేశారు ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిజిస్టర్లను రికార్డులను పరిశీలించిన ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిస్థితులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంత గ్రామాలకు అందుబాటులో ఉన్న పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ ప్రసవాలు చాలా తక్కువ నమోదు అవుతున్నాయని ఈ ప్రాంత గర్భిణీ కేసులను మండల కేంద్రం ములకపాడు భద్రాచలం ఏరియా హాస్పిటల్ కు గా పంపించడం



జరుగుతుందని అలా కాకుండా వీలైనంతవరకూ పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ప్రసవాలు జరిగేలా చూడాలని అన్నారు ఇద్దరు స్టాఫ్ నర్సులు సరిపడా సిబ్బంది ఉన్నప్పటికీ ప్రసవాలు శాతం అది తక్కువగా ఉండడం పై అసంతృప్తిని వ్యక్తం చేశారు ఇదే కొనసాగితే డిప్యూటేషన్ పై ఒక స్టాఫ్ నర్స్ ని ఇతర ప్రాంతాలకు పంపవలసి ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడిన ఆమె వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆమె వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ బాలాజీ నాయక్ డాక్టర్ మణికంఠ రెడ్డి డాక్టర్ చైతన్య హెచ్ వి అనసూర్య స్టాఫ్ నర్స్ సుజాత ఫార్మ్ అసిస్టెంట్ కృపారాణి డీఈఓ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకున్న

# ఎంపి నామ..

(మొదటిపేజీ తరువాయి..)

సభ నుంచి వాకౌట్ చేసి, బయటకు వెళ్ళిపోయారు. ఊహించిన పరిణామంతో స్పీకర్ వెంటనే బీఆర్ఎస్ ఎంపీలను అడ్డుకోవడం గమనార్హం. కాగా అదానీ వ్యవహారంపై బుధవారం పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడికాయి. ఈ అంశంపై బీఆర్ఎస్ ఎంపీలు పెద్ద ఎత్తున చర్చకు పట్టుబట్టడడంతో పాటు సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించాలనే డిమాండ్ తో పార్లమెంట్ ఉభయ సభలు దద్దరిల్లాయి. బీఆర్ఎస్ ఎంపీలు ఈ అంశాన్ని తీవ్రంగా లేవనెత్తారు. తొలుత ఉభయ సభల్లో బీఆర్ఎస్ వాయిదా తీర్మానాల కోసం నోటీసులు అందజేశారు. వాటిపై చర్చకు కేంద్రం నిరాకరించడంతో ఉభయ సభల్లో బీఆర్ఎస్ ఎంపీలు విపక్షాలతో కలిసి, ఆందోళన చేశాయి. అదానీ అంశంపై మోదీ సర్కార్ నోరు మెదపకపోవడంతో బీఆర్ఎస్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేంద్రం వైఖరికి నిరసనగా నిరసన వ్యక్తం చేసి, ఉభయ సభలను వాకౌట్ చేసి, బయటకు వచ్చారు. అనంతరం పార్లమెంట్ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ప్లకార్డులతో ఆందోళన నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఐదు రోజులుగా అదానీ - హిండెన్ బర్గ్ నివేదిక అంశంపై చర్చ కోరుతూ ఉభయ సభల్లో బీఆర్ఎస్ వాయిదా తీర్మానాలు అందజేస్తూ చర్చకు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభ నాయకులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అదానీ హిండెన్ బర్గ్ వ్యవహారంపై సత్వరమే సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించి, విచారించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్రం ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తూ , వెనుకడుగు వేస్తుందన్నారు. కేంద్రం తీరుకు నిరసనగానే ఉభయ సభలను వాకౌట్ చేశామన్నారు. అదానీ అంశంపై చర్చ జరిపేంత వరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తాము ప్రజా ప్రతినిధులమని, ప్రజలకు నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని, అందుకే అదానీ అంశంపై చర్చకు పట్టుబడుతున్నామని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## 'కంటి వెలుగు'ను

# సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

కార్యక్రమం ద్వారా కుటుంబ సభ్యులతో కలిసి కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. పరీక్ష అనంతరం అవసరమైనచో రీడింగ్ కళ్ళద్దాలు వెంటనే అందజేస్తారని, ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు అవసరమైనచో ఆర్డర్ చేసి, వారి వారి ఇళ్లకు అందేలా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, ఏఆర్ పోలీస్, జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న పోలీస్, హెూంగార్డు ల కొరకు ప్రత్యేకంగా శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. పరీక్షలు ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు చేపడతారని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరూ పరీక్షలు చేయించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బి. మాలతి, అడిషనల్ డీసీపీ(ఏఆర్) కుమారస్వామి, ఎస్బి ఏసీపీ ప్రసన్న కుమార్, ఆర్ఐలు శ్రీనివాస్, సాంబశివరావు, సిఐలు సత్యనారాయణ రెడ్డి, చిట్టిబాబు, యూనిట్ హాస్పిటల్ డాక్టర్ జితేందర్, వైద్య సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## పదికి పది ఉత్తీర్ణత సాధించాలి: డిడి రమాదేవి

(దుమ్ముగూడెం-కెరటం న్యూస్):

త్వరలో జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు 10% ఉత్తీర్ణత సాధించాలని ఐ టి డి ఏ డిడి రమాదేవి విద్యార్థులను కోరారు బుధవారం ఆమె మంగువాయి బాడవ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాలను ఆమె అడిగి తెలుసుకున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ భద్రాచలం ఐటిడి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏ లోటు లేకుండా తగిన సౌకర్యాలు ఏర్పాట్లను కల్పించడం జరిగిందని విద్యార్థులు చేయవలసిందల్లా రానున్న పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత విద్యలోకి అడుగు పెట్టాలని అన్నారు ఉపాధ్యాయులు ప్రత్యేక



టైం టేబుల్ ద్వారా పదవ తరగతి విద్యార్థులను చదివించడంలో ప్రత్యేక వహించి ఉత్తమ ఫలితాలు సాధించడంలో వారి వంతు కృషి అందించాలని అన్నారు బుధవారం ఉదయం ఆరు గంటల 30 నిమిషాలకె డి డి రమాదేవి ఆశ్రమ పాఠశాలను సందర్శించగా ఈ సమయంలో బాబూరావు మయూరి మినహా స్థానికంగా ఉండవలసిన ప్రధానోపాధ్యాయురాలు డిప్యూటీ వార్డెన్ ఇతర అధ్యాపక బృందం ఎవరు స్థానికంగా ఉండకపోవడం గమనార్హం.

## మూడో రోజు జాతరలో నిష్ఠతో గరగల గ్రామ ఊరేగింపు

(దుమ్ముగూడెం-కెరటం న్యూస్):

దుమ్ముగూడెం గ్రామంలో వెలిసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహెూత్సవం బుధవారం మూడో రోజుకు చేరుకోగా జాతరలు అత్యంత నిష్టతో జరిపే గరగలు గ్రామ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు దీనికి ముందు ఆలయం నుండి గరగలు ఊరేగింపుకు బయలుదేరేముందు ఆలయంలో ఉన్న ధ్వజస్తంభ గంటలలో ఒక గంట ఘనగన కొట్టుకుని మోగడంతో అమ్మవారు అనుగ్రహం ఇచ్చారని అత్యంత విశ్వాసంగా భావిస్తారు ఈ ఘట్టం అనంతరం పురుషులు మహిళల వేషధారణలతో గరగలను నెత్తిన పెట్టుకొని గ్రామ వీధులలో ఇంటింటికి తిరిగి గ్రామ ప్రజలు ఇచ్చిన హారతులు పూజలు స్వీకరించారు ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఎంతో ప్రతిష్టాత్మకంగా మేళ తాళాలతో డప్పు భాగ్యాలతో సంబరాలతో ఘనంగా నిర్వహించారు మూడవ రోజు జాతరలో భాగంగా మొదటి అలంకరణ హైదరాబాద్ కు చెందిన నేలపు సుబ్రహ్మణ్యం ఉమారాణి దంపతులు వారి కుటుంబ సభ్యులు ఆ రెండో అలంకరణ భద్రాచల వాస్తవ్యులు పిన్నింటి హరి లక్ష్మణరావు పనింద్ర దేవి దంపతులు వారి కుటుంబ సభ్యులు లక్ష్మీనగరం వాస్తవ్యులు లక్ష్మీ నగ ర్ శ్రీ గౌరీ శంకర్ గారి పేరు సుధారాణి దంపతులు వారి కుటుంబ సభ్యులు సమర్పించిన పట్టు వస్త్రాలు గాజులు, పసుపు కుంకాలతో అమ్మవారికి అలంకరణవించి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు బుధవారం సాం స్కృతిక కార్యక్రమాల లో భాగంగా రాగనేత్ర ఆర్కెస్ట్రా అందులో సినీ సంగీత విభావని కార్య క్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది జాతరకి విచ్చేసిన భక్తులకు ఉచిత భోజన వసతిని ఆల య కమిటీ కల్పించింది ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్ రెడ్డి డాక్టర్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.



# బెల్లం వేణుగోపాల్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలి



**ఖమ్మం, కెరటం న్యూస్**

ఖమ్మం రూరల్ మండలం, మారెమ్మ గుడి దేవాలయ కమిటీ కాలం పూర్తి చేసుకున్న తరువాత, నూతన కమిటీ ఏర్పాటు విషయంలో, ఆ గుడికి బాధ్యత వహిస్తున్న ఎండోమెంట్ ఆఫీసర్ సమతా, 2నెలల క్రితమే ఎండోమెంట్ ఆఫీస్, గ్రామపంచాయతీ, మండల ఆఫీసులలో నోటీసులు పంపిన విషయం ఆ మండల అధికార పార్టీ ప్రతినిది అయిన బెల్లం వేణుకు చెప్పలేదని, కుల అహంకారం, అధికార పార్టీ అండతో, పాలేరు ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడనని ఉద్రేకపూరితంగా, ఒక బహుజన దళిత మహిళా అధికారిపై, ఆధిపత్య కులం అహంకారంతో సంస్కారం లేకుండా తిట్టడాన్ని యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. జిల్లాలో లేని కుల పిచ్చి, పెరిగిన ఆధిపత్య కుల పెత్తందారుల సంస్కృతిని యూనిటీఆఫ్ మాల ఖండిస్తుంది. ఈ రోజు ఖమ్మం నగరంలో ఒక బహుజన ఉద్యోగస్తురాలు, అయిన సమత పై, వేణు అనే అధికార %దీ=హా% పార్టీ మండల నాయకుడు, విచక్షణ కోల్పోయి తీవ్రమైన మానసిక వేధింపులకు గురిచేసి ఆత్మహత్య ప్రయత్నం చేయటానికి కారణమయిన వేణుగోపాల్ ను అరెస్టు చేసి, చట్ట రీత్యా చర్య తీసుకొని కఠినంగా శిక్షించాలని, మరొకసారి ఇలాంటివి పునారావృతం కాకుండా, దళిత బహుజనులకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఆఫ్ మాల జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు, గులగట్టు యల్లయ్యగారు, చిలకబత్తిని కనకయ్య గారు, మరియు డా ఎంఎఫ్ గోపినాథ్ గారు, యూనిటీ ఆఫ్ మాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కందుల ఉపేందర్, గుమ్మడి కనకరాజు, జిల్లా నాయకులు, జాగటి మధు, నల్లపు రమేష్, వినుకొండ రమేష్, గుమ్మడి నర్సయ్య, తదితరులు ఆసుపత్రికి వెళ్లి సూపరిండెంట్ ని కలిసి, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేసినారు. అలాగే ఉన్న అధికారి సమత వద్దకు పోయి పేషంట్ యొక్క కండీషన్ అడిగి తెలుసుకున్నారు. ఈ కుల ఉన్మాదులపై చర్యలు తీసుకొని యెడల, యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# పోడు భూముల పట్టాల జారీకి చర్యలు



**ఖమ్మం, కెరటం న్యూస్ ఫిబ్రవరి 8:**
పోడు భూముల పట్టాల జారీకి చర్యలు చేపట్టాలని సాంఘీక సంక్షేమ శాఖ కమీషనర్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పోడు భూముల ప్రత్యేక అధికారి డా. యోగితా రాణా అన్నారు. బుధవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు, రెవిన్యూ అధికారులు, అటవీ అధికారులతో అటవీ హక్కు పత్రాల జారిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూముల సమస్యలకు పరిష్కారం లభించనుందని అన్నారు. పోడు భూముల్లో సాగు చేస్తున్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలనలు చేసి, గ్రామ సభలు చేపట్టి, అర్హులైన వారికి పట్టాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో పోడు భూములకు సంబంధించి షెడ్యూల్ తెగలకు వారి నుండి 9,507 దరఖాస్తులు 25,515 ఎకరాల్లో హక్కు పత్రాల కొరకు వచ్చాయన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే, విచారణ అనంతరం గ్రామ సభలు నిర్వహించి, తీర్మాణం చేపట్టి, అట్టి తీర్మానాలు డివిజన్ స్థాయిలో ఎస్డిఎల్సి పంపుట, అక్కడ ఆమోదం తదుపరి, జిల్లా స్థాయిలో జిల్లా స్థాయి అటవీ హక్కుల కమిటీకి సిఫారసు చేయుట జరిగిందని ఆమె అన్నారు. షెడ్యూల్ తెగలకు సంబంధించి 6,989 దరఖాస్తుదారులు 11,462.32 ఎకరాలపై, అదనపు ప్యాచుల కొరకు 2,598 దరఖాస్తులు 2,535.35 ఎకరాలకు, మొత్తంగా 13,997.67 ఎకరాల్లో స్వాధీనంలో ఉన్నారన్నారు. గ్రామ సభలో 6,795 దరఖాస్తులు, 2,556 అదనపు ప్యాచ్‌లు మొత్తంగా 13,656.95 ఎకరాలకు సిఫారసులు చేసినట్లు ఆమె తెలిపారు. పూర్తయ్యాయన్నారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఇప్పటివరకు 3,315 దరఖాస్తులు 4,359.38 ఎకరాలకు గాను ఆమోదించినట్లు తెలిపారు. జిల్లా స్థాయి సమావేశంలో అన్ని దరఖాస్తులపై పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అభ్యంతరాలుంటే పరిశీలించి, ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ఆమె తెలిపారు. సమీక్ష లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబం ధించి వచ్చిన దరఖాస్తులు, పరిశీలనలు, గ్రామసభలో సిఫారసుపై సమీక్షించారు. సమావేశంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు వి.పి. గౌతమ్, అనుదీప్, భద్రాచలం ఐటీడీఏ పీవో గౌతమ్ పోట్రూ, ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లాల రెవిన్యూ, అటవీ అధికారులు పాల్గొన్నారు.

## వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్**

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

అంగన్వాడి వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణంలో అంగన్వాడీ వర్కర్ల యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఐసిడిఎస్ ను ప్రైవేటు పరం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. ఐసిడిఎస్ కు కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడమే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, చట్ట ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్ కు బడ్జెట్లో కేంద్రం నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని, మార్చి ఒకటి రెండు తేదీలలో జిల్లా, మండల కేంద్రాలలో జరిగే నిరసన కార్యక్రమాలలో అంగన్వాడి వర్కులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి కోటేశ్వరి, నాయకులు కుమారి, నాగమణి, ఉమాదేవి, వెంకట్ రావమ్మ, అన్నపూర్ణ, రమాదేవి, రాజ్యం, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.





# బెల్లం వేణుపై చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం, కెరటం న్యూస్**

దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సమతపై అధికార పార్టీ బి ఆర్ ఎస్ నాయకుడు బెల్లం వేణు అనుచిత వ్యాఖ్యానాలను, బెదిరింపులను తీవ్రంగా ఖండించాలని, అతనిని వెంటనే అరెస్టు చేసి, కేసు నమోదు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి,జిల్లా కార్యదర్శి టీ ఝాన్సీ, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు గంట శ్రీనివాసరావు డిమాండ్ చేశారు,ఈరోజు గవర్నమెంట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న సమతను పిఓడబ్ల్యూ పివై ఎల్ బృందం పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ శిరోమణి, టీ ఝాన్సీ గంట శ్రీను, మాట్లాడుతూ,జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులను అధికార పార్టీ నాయకులు చెప్పిన పనులు చేయకుంటే, బెదిరించటం లేదంటే ఉద్యోగాలను తీసేస్తామని, అసభ్యంగా మాట్లాడటం తీవ్రమైన తప్పని వారన్నారు. ఇప్పటికే అది అవసరం లేకపోయినా అధికార పార్టీ నాయకుల జోక్యం చేసుకోవడం, నీతి బాహ్యమైన చర్య అని వారు విమర్శించారు. బెల్లం వేణు ఒక నియంతలాగా ఒక మహిళ ఉద్యోగినిపై అసభ్యంగా మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని వారన్నారు. ఆమె చావు బతుకుల మధ్యన ఉంటే కనీసం పట్టించు కోకుండా బెది రించటం ఏమి చేసుకుంటారో చేసుకోండి,మాదే రాజ్యం అని మాట్లాడుతున్నారని వారు అన్నారు. కావున, మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే అరెస్టు చేసి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అధికారులనువారు హెచ్చరించారు. ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యూ )జిల్లా కార్యదర్శి ఝాన్సీ, జిల్లా నాయకులు చైతన్య, పివై ఎల్ జిల్లా నాయకులు చందు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రాధ కుటుంబానికి అండగా ఉంటాం

**టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ లో డ్రాఫ్ట్ మెన్ గా విధులు నిర్వహిస్తూ, టీఎన్జీవోస్ యూనియన్ మహిళా విభాగంలో జాయింట్ సెక్రెటరీగా ఉన్న రాధ నిన్న అనారోగ్యంతో మరణించారు.ఆమె భౌతికకాయాన్ని టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్లు లు అఫ్జల్ హసన్ ల్యాండ్ రికార్డ్స్ ఏ .డి లు శ్రీనివాసులు, రాము, ఫోరమ్ అధ్యక్షులు లక్ష్మణ్ కార్యదర్శి మురళి సుపేరొటెండెంట్ శాంత కుమారి మరియు సహచర ఉద్యోగులతో కలిసి వారి స్వగ్రామం తిరుమలాయపాలెం లో సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ రాధ కు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.2008 లో ఉద్యోగం పొంది,సర్వీస్ లో మంచి పేరుతో పాటుగా కష్టపడి పని చేస్తారనే గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు.రెండు పర్యాయాలు ఉత్తమ ఉద్యోగిగా అవార్డ్ లు పొందారని అన్నారు. ఆమె మరణం సర్వే ల్యాండ్స్ డిపార్ట్మెంట్ కు తీరని లోటని చెప్పారు. రాధ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేలా జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తో మాట్లాడతనని అఫ్జల్ హసన్ తెలిపారు. ఆమె కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు.భౌతికకాయాన్ని సందర్శించిన వారిలో టీఎన్జీవోస్ యూనియన్ స్టేట్ అర్గనైజింగ్ సెక్రెటరీ నందగిరి శ్రీను,చుంచు వీరనారాయణ ,భాగం పవన్, టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా, జిల్లా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ బుద్దా రామకృష్ణ,మహిళా విభాగం అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి, స్వప్న, అఖిల, మల్లీశ్వరి సర్వే ల్యాండ్ రికార్డ్స్ డీ .ఐ .లు లూర్థు ,శ్రీనివాస్, వెంకట్రావు, ఉపేందర్, వెంకటరత్నం, బాష, వెంకయ్య, రాజు, అశోక్, అరుణ, ఈశ్వరి, ధనలక్ష్మి, ఉషా, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గు బ్లాకులను ఎవరికీ కేటాయించలేదంటా!

**రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించడం తప్పనిసరి కాదంటా!**

**బీఆర్ఎస్ లోక్ సభా నాయకులు నామ నాగేశ్వరరావు లిఖిత పూర్వక ప్రశ్నకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సమాధానం**

న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

ఒక వైపు సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరిస్తూనే మరో వైపు అబ్బే అటువంటిదేమి లేదని తాను అడిగిన లిఖిత పూర్వక ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇచ్చిందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. దేశ వ్యాప్తంగా బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలు కేటాయించడం వాస్తవం కాదా ? ఇప్పటి వరకు సింగరేణి కంపెనీకి చెందిన ఎన్ని బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించారు ? సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించే ముందు తెలంగాణ ప్రభుత్వాన్ని సంప్రదించారా? అని నామ కేంద్రాన్ని లోక్ సభలో లిఖిత పూర్వకంగా ప్రశ్నించారు. దీనిపై కేంద్ర బొగ్గు, గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషి సమాధానం ఇస్తూ సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేట్ కంపెనీలకు కేటాయించలేదని తెలిపారు. బొగ్గు గనుల చట్టం ( ప్రత్యేక నిబంధనలు ) – 2015లో నిబంధనల ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బొగ్గు గనులు కేటాయింపుదారుని ఎంపిక చేసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఆ హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు. మైన్స్, మినరల్ చట్టంలోని నిబంధనల ప్రకారం బొగ్గు బ్లాకుల కేటాయింపునకు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించడం తప్పనిసరి కాదని చెప్పడం గమనార్హం. ఒక వైపు తెలంగాణ రాష్ట్రంతో ముందస్తుగా ఎటువంటి సంప్రదింపులు జరపకుండానే సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు చర్యలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పుడిలా మాట్లాడడం. ఆశ్చర్యంగా ఉందని నామ పేర్కొన్నారు. రామగుండం సభలో ప్రధాని సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరించడం లేదని చెప్పి, ఆ తర్వాత సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణకు పూనుకోవడంతో యావత్ తెలంగాణ సమాజమంతా నిరసనతో ఎదురు తిరిగిన సంగతి తెలిసిందేనని నామ గుర్తు చేశారు. సింగరేణిపై తెలంగాణ ప్రభుత్వానికి సంపూర్ణ హక్కులు ఉన్నాయని నామ స్పష్టం చేశారు. లక్షలాది మంది సింగరేణిపై ఆధారపడి జీవిస్తున్నారని, అటువంటి సంస్థను దొడ్డి దారిన ప్రైవేటీకరిస్తే మొత్తం తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని నామ స్పష్టం చేశారు. సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని నామ పేర్కొన్నారు. ఈ విషయంలో ఎటువంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని నామ తెలిపారు.కాగా కేంద్రం విడుదల చేసిన బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ లిస్టులో తెలంగాణాకు చెందిన సింగరేణి బొగ్గు బ్లాకుల పేర్లు లేకపోవడం గమనార్హం.



# పార్లమెంట్ నుంచి బీఆర్ఎస్ ఎంపీల వాకౌట్




**- వాయిదా తీర్మానానికి అనుమతించాలని పట్టు**

**- అదానీ - హిండెన్ బర్గ్ పై జేపీసీ కి డిమాండ్**

**- గాంధీ విగ్రహం వద్ద విపక్ష ఎంపీలతో ఆందోళన**

న్యూఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

పార్లమెంట్ ఉభయసభల్లో ఐదో రోజు కూడా అదాని–హిండెన్ బర్గ్ నివేదిక అంశంపై ఆందోళన కొనసాగింది. ఈ అంశంపై బీఆర్ఎస్ సహా విపక్ష పార్టీలు చర్చ కోరుతూ ఉభయసభల్లో వాయిదా తీర్మానం ఇస్తూ.. చర్చకు పట్టు బడుతున్నా కేంద్రం పెడచెవిన పెట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు అదానీ – హిండెన్ బర్గ్ అంశం పై కేంద్రం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఉభయ సభల నుంచి వాకౌట్ చేశారు. మోదీ – అదానీల కుంభకోణాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) ద్వారా విచారణ జరిపించాలని నినాదాలు చేస్తూ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో ప్రదర్శన నిర్వహించారు. గాంధీ విగ్రహం ఎదుట చేరుకుని అక్కడ ఆందోళన నిర్వహించారు. జేపీసీ ద్వారా విచారణ జరపాలని, మోదీ, అదానీలకు వ్యతిరేకంగా ప్ల కార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, ఇతర విపక్ష పార్టీల ఎంపీలతో కలిసి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కూడా పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్లమెంటరీ పక్ష నేతలు కే. కేశవరావు, నామా నాగేశ్వరరావు లు మీడియాతో మాట్లాడారు. అదాని–హిండెన్ బర్గ్ నివేదిక అంశంపై విపక్ష పార్టీలన్నీ చర్చ కోరుతూ ఉభయసభల్లో వాయిదా తీర్మానాలు ఇస్తుంటే ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆరోపించారు. కేంద్రం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా బీఆర్ఎస్ ఎంపీలమంతా ఉభయ సభల నుంచి వాకౌట్ చేశామని చెప్పారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కీలకమైన ఈ అంశంపై చర్చకు అనుమతించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసేదాకా తమ ఆందోళన కొనసాగుతుందని ప్రకటించారు.

# కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధుల కోతను నిరసిస్తూ ధర్నా..

**పత్తి ధర క్వింటాళ్లకు 12 వేల రూపాయలు నిర్ణయించి సిసిఐ కొనుగోలు చేయాలి**

**కరెంటు కోతలు లేకుండా పగటిపూట నిరంతరాయంగా సరఫరా చేయాలి అని డిమాండ్ చేస్తూ**

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన**

కామేపల్లి, కెరటం న్యూస్

బడ్జెట్లో ఎరువులు సబ్సిడీ ఏభై వేల కోట్ల రూపాయల తగ్గించటం ,వ్యవసాయ పరిశోధనలకు నిధులు కేటాయించకపోవడం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మూసి వేయాలనే ఆలోచన తో కేంద్ర బడ్జెట్ లో కేవలం లక్ష రూపాయలు మాత్రమే కేటాయించారు అని, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా పత్తి ధర క్వింటాళ్లకు 12 వేల నిర్ణయించి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పండితాపురం లో పెద్ద ఎత్తున రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అనుబంధ రంగాలకు నిధులు కేటాయింపు కోత పెట్టడం ద్వారా రైతులను కార్పొరేట్ కంపెనీల కోసం బలి చేసే విధానాన్ని అనుసరిస్తుంది అన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దేశవ్యాప్తంగా పత్తి కొనుగోలు చేసే సంస్థను పూర్తిగా ఎత్తి వేసేందుకు కేవలం లక్ష రూపాయలు మాత్రమే బడ్జెట్లో కేటాయించారు అని అన్నారు, ఈ సీజన్లో అధిక వర్షాల వల్ల పత్తి దిగుబడి తగ్గి ధర లేక రైతులు ఆత్మహత్యలుకు పాల్పడుతూ ఉంటే ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయాల్సిన బాధ్యత నుంచి విస్మరించిందని అన్నారు క్వింటాలకు 12 వేల రూపాయలు ధర నిర్ణయించి సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు వ్యవసాయ పరిశోధనలకు నిధులు లేకపోతే విదేశీ విత్తనాలు విదేశీ టెక్నాలజీ పై ఆధార పడాల్సిన పరిస్థితి వచ్చి అధిక ధరలకు కంపెనీలు విక్రయం చేసే పరిస్థితికి వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు గత సంవత్సరం బడ్జెట్ కంటే ఎరువులకు 50 వేల కోట్ల రూపాయలు కోత విధించడం వలన రసాయన ఎరువులు ధరలు రైతులకు అందుబాటులో ఉండవని ఎరువులు అందుబాటులో లేక ఉత్పత్తులు గణనీయంగా పడిపోయి వ్యవసాయం గిట్టుగా పాటు కాకపోతే కార్పొరేట్ వ్యవసాయాన్ని రైతులు వ్యవసాయ క్షేత్రాల్లోకి చొపించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు రాష్ట్రంలో వ్యవసాయ విధానం రైతులకు అనుకూలంగా ఉందని ప్రచారం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంలో పంటల భీమా పథకానికి నిధులు కేటాయించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు గత రెండు సంవత్సరాల నుంచి వరుస సీజన్లో మిర్చి రైతులు దారుణంగా దెబ్బతిన్నారని వైరస్లుతో దెబ్బతిన్న మిర్చి రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, కరెంటు కోతలు లేకుండా పగటిపూట నిరంతరాయంగా సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం కామేపల్లి మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు, గుండా వెంకటరెడ్డి, అంబటి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పతల వెంకన్న, బాదవ శ్రీనివాస్, రవి ,వినోద్ రావు, సూర్య నారాయణ, ఉసేన్, మేడ శరబంధి, గోడ్ల వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై ఆధిపత్య కులాల దాడులు నశించాలి

**ఎస్సీ , ఎస్టీ , బిసి మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో బుధవారం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళితులపై ఆధిపత్య కులాల దాడులు నశించాలి అని నిరసన తెలియజేశారు. అనంతరం ఐక్యవేదిక చైర్మన్, కన్వీనర్లు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత ఆధిపత్య కులాలు చేస్తున్నటువంటి దాడులు దాడిని నిత్య కృత్యమైనవి మొన్న న్యాయవాద దంపతులపై జరిగిన దాడి మరువకముందే నిన్న సమత అనే ప్రభుత్వ ఉద్యోగిని మానసిక వేధింపులకు గురిచేసి ఆత్మహత్య ప్రయత్నానికి పూరి కొలిపిన వైనం వెలుగులోకి వచ్చిందని . నేడు రేపు ఏమి జరుగునో ఏమేమి జరుగునో అని అన్నారు . అణగారిన వర్గాలు ఆందోళనలో జీవితాన్ని వెల్లదీస్తున్నారు . ఈ దాడులపై ఇకనైనా జిల్లా పరిపాలన యంత్రాంగం దృష్టిసారించి నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. మరొక సంఘటన భవిష్యత్తులో జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు , కన్వీనర్ గుంతేటి వీరభద్రం మరియు నాయకులు అబ్దుల్ రహమాన్ , పద్మాచారి , బద్రునాయక్ , పెరుగు వెంకటరమణ , ఆర్పీఎఫ్ పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ నకరికంటే సంజీవరావు , మాల మహానాడు నాయకులు కట్టే సుధాకర్ , దాసరి శ్రీనివాస్ , ఆందోని , ముప్ప మంగయ్య , తోగర రమేష్ , జంగిపల్లి రవి , ఉపేంద్ర నాయక్ , రమ్య , రావుల వెంకట్ , అఖిల్ , రావుల వెంకటేశ్వర్లు , షేక్ మస్తాన్ , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , ప్రణయ్ , వీరన్న నాయక్ , మెట్ట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# రాయల ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్

**రాహుల్ గాంధీ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న రాయల**

**నేను మీ రాయల నాగేశ్వరరావుని ఆశీర్వదించండి**

పాలేరు, కెరటం న్యూస్

పాలేరులో అవినీతి రహిత పాలన కావాలంటే కాంగ్రెస్ పార్టీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్న రాయల నిత్యావసర సరుకులు,గ్యాస్,పెట్రోల్ ధరలపై భగ్గుమంటున్న ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ పాలనపై తమ ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు నేలకొండపల్లి, కెరటం న్యూస్ ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కాంగ్రెస్ పాలన రావాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు అన్నారు. పాలేరు నియోజకవర్గం, నేలకొండపల్లి మండలం మండ్రాజుపల్లి గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ఇంటి ఇంటికి వెళ్లి భారత్ జోడో యాత్ర ఉద్దేశ్యాన్ని ప్రజలందరికి వివరిస్తూ ప్రజలతో మమేకమై ప్రజలు చేప్తున్న సమస్యలను వింటూ, సమస్యలు తొలగుతాయని అనే ఉద్దేశంతోనే హాథ్ సే హాథ్ జోడో యాత్ర ప్రారంభమైందని తెలియ జేశారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు నియంతృత్వ పాలనలో నిత్యావసర సరుకులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, ధరలు భగ్గుమంటున్నాయి, అవినీతి లేని పాలన కావాలంటే కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యం రావా లంటే కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమని తెలి పారు. ఈ సందర్భంగా రాయల పాదయాత్ర కు మంచి స్పందన లభించింది.



# బెల్లం వేణుని తక్షణమే అరెస్టు చేయాలి



**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు**

ఖమ్మం,కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సమతను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం రూరల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు బెల్లం వేణు ఖమ్మం దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సమత ను బెదిరించడం సరికాదని అన్నాడు. అధికార పార్టీ అయితే ఏం హక్కు ఉందని ఆమె ను బెదిరించారు. ఒక మహిళతో మాట్లాడడం ఇలాగేనా మన ఇంట్లో కూడా మహిళలు ఉన్నారు వాళ్ళకి కూడా ఇలాగే అవమానం జరిగితే అప్పుడు మీకు తెలుస్తది అని అన్నారు. దీనిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆమెకు న్యాయం చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కందుకూరి వెంకటనారాయణ, తనగంపాడు సర్పంచ్ కేతినేని వేణు, ఖమ్మం రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆరెంపుల రామయ్య, నేలకొండపల్లి ఎస్సీ సెల్ నాయకులు లక్ష్మీనారాయణ, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావిక్ (సాయి) కుటుంబ సభ్యులను పరామర్శించిన జడ్పీ చైర్మన్

**అమెరికా నుండి మృతదేహాన్ని మధిర కు తీసుకొచ్చేందుకు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ప్రత్యేక చొరవ**

**జిల్లా మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ సహా తానా ప్రతినిధులతో ఇప్పటికే మాట్లాడిన లింగాల కమల్ రాజు**

**అండగా ఉంటాం ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు లింగాల కమల్ రాజు భరోసా**

మధిర, కెరటం న్యూస్

మధిర పట్టణానికి చెందిన మహంకాళి ఉమా శంకర్ కుమారుడు మహంకాళి శ్రావిక్ (సాయి) ఏడాది క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళాడు కాగా అక్కడ రెండు రోజుల క్రితం జరిగిన ప్రమాదంలో గాయపడి మరణించిన విషయం విదితమే కాగా బుధవారం నాడు మధిర పట్టణంలోని వారి నివాసానికి వెళ్లిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చి ధైర్యంగా ఉండాలని సూచించారు అమెరికా నుండి శ్రావిక్ (సాయి) మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చి మధిర లోని తల్లిదండ్రుల వద్దకు తీసుకొచ్చేందుకు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు ప్రత్యేక చొరవ తీసుకుని నిన్నటి నుండే రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, జిల్లా మంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ లతో పాటుగా తానా ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడారు విద్యార్థి మృతదేహాన్ని మధిర తీసుకొచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు



# క్రికెట్ పోటీలు ప్రారంభించిన టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



నేలకొండపల్లి, కెరటం న్యూస్

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో శివరాత్రి పండుగను పురస్కరించుకుని రాయల యువసేన అధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అనంతరం క్రికెట్ ఆడుతూ యూత్ ను ఉత్సాహపరిచారు, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్.సి జిల్లా అధ్యక్షులు బోడ్డు బోందయ్య, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, కట్టెకోల నాగేశ్వరరావు, యంపిటీసి కట్టకోల సుధాకర్, పిన్నబోయిన సుబ్బారావు,పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కుక్కల హనుమంతరావు, మండల యస్.సి అధ్యక్షులు జెల్లీపల్లి నాగేశ్వరరావు,యస్.సి సెల్ జిల్లా కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ, ఐఎన్ టీ యూసీ అధ్యక్షులు గోపి ఉపేందర్, కట్టెకోల నాగార్జున,గుడిబోయిన వెంకటేశ్వర్లు, కుక్కల ఆదాం,ధనవత్ సైదులు, పోట్టపింజర రవి, ఉప సర్పంచ్ మేళ్ళచెర్వు నాగేశ్వరరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖజమీయా, నేలకొండపల్లి మండలం యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, కుక్కల నరేష్, లంజపల్లి వీరబాబు, ధనవత్ సంతోష్,హరి, భూక్యా బాలాజీ, పెద్దపాక ముత్తయ్య, బాలక్రిష్ణ, వినోద్, పిన్నబోయిన హరిక్రిష్ణ, తోట ధనుస్సు పాల్గొన్నారు.





# మున్నేరు కిరువైపులా కరకట్ట నిర్మించాలి

**సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమామ్.**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం మున్నేరుకి ఇరువైపులా కరకట్టను నిర్మించాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హిమాం అన్నారు. ఈరోజు 30 డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎర్ర నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ ఖమ్మం 3 టౌన్ ప్రాంతంలో సుమారు లక్షన్నర జనాభా నివసించు చున్నారు. మున్నేరుపై ఈ మధ్యనే కేసీఆర్ గారు కొత్త బ్రిడ్జి నిర్మాణం కోసం 1,80 కోట్లను విడుదల చేయడం జరిగింది దానికి పట్టణ ప్రజలందరూ కూడా అలాగే సిపిఎం కూడా హర్షం వ్యక్తం చేయడం జరిగింది. మున్నేరుపై బ్రిడ్జి తో పాటు ఇరువైపులా కరకట్ట నిర్మించాలని కరకట్ట నిర్మించిన తర్వాత పంపిణీల రోడ్డు చివర ట్యాంకు దగ్గర నుండి కాలువ ఒడ్డు ప్రాంతం వరకు మధ్యలో ఆనకట్ట నిర్మించి బోటు షికారు కూడా పెట్టాలని ఆ సందర్భంగా టూరిజం ప్రాంతంగా దాన్ని అభివృద్ధి చేయాలని. కరకట్ట నిర్మించడం వలన చుట్టుపక్కల ప్రజలకు కూడా ఇబ్బంది లేకుండా వర్షాలు కురిసినప్పుడు నీళు రాకుండా ఉంటుందని ఆయన అన్నారు వెంటనే కరకట్ట నిర్మాణం పనులు ప్రారంభించాలని అలాగే మున్నేరు బ్రిడ్జి పనులు కూడా వెంటనే ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం 3 టౌన్ నాయకులు రంగు హనుమంతచారి, పెద్దోజు ఉపేంద్ర చారి, మద్ది శ్రీను, పొదిళ్ల రాఘవయ్య, షేక్ కులసనా బేగం పాల్గొన్నారు.

